## రాహుల్‌గాంధీని సన్మానించిన గీతారెడ్డి



రాహుల్‌గాంధీని సన్మానిస్తున్న గీతారెడ్డి

**జహీరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:** లోక సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీని మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి సోమవారం సన్మానించారు. వికారాబాద్‌లో జరుగుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ తరగతుల ముగింపు సభకు ముఖ్యఅతిథిగా రాహుల్‌గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, పిఎసి సభ్యులు, మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఉన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## సిసి కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చు : కుషాల్కర్



మాట్లాడుతున్న అడిషనల్ డిసిపి కుషాల్కర్

**చేర్యాల, మార్చి 2,ప్రభాతవార్త :** సిసి కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని అడిషనల్‌డిసిపి అడ్మిన్ కుషాల్కర్ తెలిపారు. సోమవారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో 10 సీసీ కెమరాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. ప్రతి గ్రామంలో, ఇంటి ముందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు నేరస్థులను సులువుగా గుర్తించవచ్చని తెలిపారు. పోలీసులకు వ్యాపారస్థులు, ఇతర సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రమేష్, ఎస్సై అపూర్వరెడ్డి, సర్పంచ్ మేడబోయిన కుమార్, పంచాయతి కార్యదర్శి రజిత ,గ్రామస్థులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి ఆమె మాట్లాడారు.ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి దరఖాస్తులను అందజేస్తారని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించడానికి అధికారులు తగు శ్రద్ద తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో 165 దరఖాస్తులను స్వీకరించినట్లు వివరించారు. అంతకు ముందు జిల్లా అధికారులులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని గురుకులాలు, హాస్టల్లో భోజనం, వసతి ఇతర విషయాలను పర్యవేక్షణ చేయడానికి జిల్లా, మండల స్థాయి అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక సిసి కెమెరా 10 మంది జవాన్లతో సమానం

### శిక్షణ ఐపిఎస్ అయేషా ఫాతిమా



మాట్లాడుతున్న శిక్షణ ఐపిఎస్ అయేషా ఫాతిమా

**చిన్నకోడూరు, మార్చి 2, ప్రభాతవార్త :** ఒక సిసి కెమెరా 10 మంది జవాన్లతో సమానంగా పని చేస్తాయని శిక్షణ ఐపిఎస్ అయేషా ఫాతిమా అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లిలో సోమవారం సర్పంచ్ కూర మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 సిసి కెమెరాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఆన్‌లైన్ బెట్టింగులకు యువత దూరంగా ఉండాలన్నారు. యువత కదలికలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. సిసి కెమెరాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో నేరాలు తగ్గుముఖం పడుతాయన్నారు. కాగా గ్రామంలో మద్యపానం నిషేధం చేస్తున్నట్లు పంచాయతీ పాలకవర్గం శిక్షణ ఐపిఎస్ ఆయేషా ఫాతిమాకు తీర్మాణ పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, ఎస్ఐ చంద్రమోహన్, మాజీ ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మాజీ ఎంపిటిసి మల్లేశంగౌడ్, గ్రామస్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### ఎసిపి సదానందం



సిసి కెమెరాలు ప్రారంభిస్తున్న హుస్నాబాద్ ఎసిపి సదానందం

**కోహెడ, మార్చి 2, ప్రభాతవార్త :** వంద మంది పోలీసులు చేయని పని ఒక సీసీ కెమెరా చేస్తుందని హుస్నాబాద్ ఎసిపి సదానందం అన్నారు. మండల పరిధిలోని శ్రీరాములపల్లిలో సోమవారం 8 సిసి కెమెరాలను సర్పంచ్ పోలు శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సిసి కెమెరాల ఏర్పాటుతో గ్రామాల్లో నేరాలు తగ్గుతాయన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, కార్యదర్శి జగన్‌మోహన్, విపిఓ వేణు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల కోసం అధికారుల ఎదురు చూపులు

**చౌటకూరు/పుల్‌కల్, మార్చి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రాలైన పుల్‌కల్, చౌటకూరుల్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించి ధరఖాస్తుల కోసం అధికారులు ఎదురు చూపులు చూడాల్సి వచ్చింది. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజావాణిలో ధరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినా ప్రజలు మాత్రం ప్రజావాణిలో ధరఖాస్తులు చేసుకోవడం లేదు. ప్రజలు ఎప్పుడు ధరఖాస్తులు తీసుకువస్తారా అని అధికారులు వేచిచూడాల్సి వస్తోంది. గతంలో సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు చేసుకున్నా సమస్యలను పరిష్కారం కానందునే ప్రజలు ధరఖాస్తులు చేసుకోవడం లేదన్న గుసగుసలు వినవస్తున్నాయి. ప్రజావాణికి అధికారులు విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా విద్యుత్, మహిళా శిశుసంక్షేమం, ఉపాధిహామి, ఎక్సైజ్ పోలీసు, నీటి పారుదల, గ్రామీణ రక్షిత మంచినీటి పథకం, ఆర్టీసి తదితర శాఖల అధికారులు తమకేం పట్టనట్లుగా ప్రజావాణికి దూరంగా ఉంటున్నారు.




చౌటకూరు ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

# ప్రజా భద్రతకే 'సిద్దిపేట సురక్ష నేత్ర'

### సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్



సిపి కార్యాలయంలో సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సీపీ రష్మీ పెరుమాళ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
సామూహిక కృషి ప్రజల సహకారంతో 'సిద్దిపేట సురక్ష నేత్ర' పోలీసింగ్ వ్యవస్థలో పారదర్శకతను, ప్రజల నమ్మకాన్ని పెంచే ఒక మైలురాయిగా నిలుస్తుందని సీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. సాంకేతికత, పౌరుల భాగస్వామ్యంతో ప్రజా భద్రతను బలోపేతం చేసే లక్ష్యంతో జిల్లా పోలీసు విభాగం 'సిద్దిపేట సురక్ష నేత్ర' అనే సమగ్ర సిసిటివి ఆధారిత సామాజిక భద్రతా కార్యక్రమానికి సోమవారం సీపీ కార్యాలయంలో శ్రీకారం చుట్టి ప్రారంభించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 200పైగా సిసిటివి కెమెరాలను ప్రారంభించినట్లు సీపీ తెలిపారు. 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమం ద్వారా నేర నివారణ, గుర్తింపు, ప్రజా భద్రతను మెరుగుపరచడానికి జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, వ్యాపార సంస్థలు, నివాస ప్రాంతాలను పటిష్టమైన సిసిటివి నిఘా పరిధిలోకి తీసుకరావడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీలు, మండలాలు తమ పరిధిలో సిసిటిసి నెట్‌వర్క్‌ను విస్తరించడంలో స్వచ్ఛందంగా పాల్గొనాలన్నారు. వ్యాపార సంస్థలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాలు,పెట్రోల్ బంకులు, కార్యాలయాల వద్ద నిరంతరనిఘా నేరస్థులను భయపెడుతుందని వేగవంతమైన విచారణకు రికార్డు చేయబడిన ఫుటేజీలు సాక్ష్యాల సేకరణ ధర్యాప్తులో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. సాంకేతికతతో కూడిన కమ్యూనిటీ పోలీసింగ్‌లో సిద్దిపేటను ఒక ఆదర్శ జిల్లాగా మార్చేందుకు అందరం కలిసి పనిచేద్దామన్నారు. గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్దలు,యువజన సంఘాలు, వ్యాపార వర్గాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ కుశాల్కర్, అదనపు డిసిపి ఎఆర్ సుభాష్ చంద్రబోష్, ఎసిపిలు రవీందర్‌రెడ్డి, సదానందం, నర్సింలు, సిఐలు కిరణ్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

**జిల్లాలో 200 సిసి కెమెరాలను ప్రారంభించాం**

**ములుగు, మార్చి 2 (ప్రభాతవార్త):** సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయనున్నామని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీపెరుమాళ్ అన్నారు. ములుగు మండలం కొత్తూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన 20 సిసి కెమెరాలను సర్పంచ్ గడీల సరిత, గజ్వేల్ ఏసిపి నర్సింలుతో కలిసి సోమవారం సిపి రష్మీ పెరుమాళ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపి రష్మీ పెరుమాళ్‌కు సర్పంచ్ గడీల సరిత గోవర్ధన్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపి రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ సోమవారం ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 200 సిసి కెమెరాలను ప్రారంభించామన్నారు. ప్రతి ఒక్కరికి మొబైల్ ఫోన్ ఎలాగో, గ్రామానికి సిసి కెమెరాలు అలాగే ఉండాలని తెలిపారు. నేరస్థులను గుర్తించడంలో సిసి కెమెరాలు దోహదం చేస్తాయని అన్నారు. సుమారు 70 శాతం క్రైమ్ కేసులు సిసి కెమెరాలతో గుర్తించగలిగామని తెలిపారు. ఒక్కో సిసి కెమెరా పది మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. బంగారం, వెండి భారీగా పెరిగాయని, మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి నిఘా నేనరతాల పటిష్ట భద్రత గ్రామాలకు ఉన్నట్లయితే క్రైమ్ రేటు తగ్గి గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతా యని అన్నారు. కొత్తూరు గ్రామానికి సిసి కెమెరా లను ఏర్పాటు చేయించిన జై హనుమాన్ సీడ్స్ యజమాని గడీల గోవర్ధన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ రూరల్ సిఐ రవిరాజు, ములుగు ఎస్ఐ రఘుపతి, ఎస్ఐ ఆండాలు, ఉప సర్పంచ్ రవి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

**మీనాజిపేటలో...**

**వర్గల్, మార్చి 2 (ప్రభాతవార్త):** సిసి కెమెరాల వల్ల గ్రామాలకు భద్రత పెరుగుతుందని, నేర శోధనలో సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అన్నారు. సోమవారం వర్గల్ మండల పరిధిలోని మీనాజిపేట గ్రామంలో స్నేహ ఫౌండేషన్ వారు ఏర్పాటుచేసిన 19 సిసి కెమెరాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాను క్రైమ్ ఫ్రీగా మార్చడానికి సిద్దిపేట సురక్ష నేత్ర అనే కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సిసి కెమెరాల పనితీరును ఎల్లవేళలా పరిశీలించాలని, వాటి నిర్వహణ చూసుకోవాలని గ్రామ పాలకవర్గానికి సూచించారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు, స్నేహ ఫౌండేషన్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గజ్వేల్ సిఐ రవిరాజు, గౌరారం ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ కీసరి వెంకటేష్, ఉపసర్పంచ్ రాణి సహదేవ్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి బాబురావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్

## ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 2 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ల ఉమహారతితో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూసమస్యలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, వ్యవసాయ, విద్య, వైద్యఆరోగ్య, డిడబ్ల్యుఓ, డిసిఎస్ఓ, పశుసంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్‌కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణిలో 56 అర్జీలు అందాయని తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఏఓ, ప్రజలు, పాల్గొన్నారు

**శిశు సంరక్షణకు ప్రాధాన్యం...**

**సంగారెడ్డి, మార్చి 2 ప్రభాతవార్త :** జిల్లాలో చిన్నారుల సంరక్షణ, వృద్ధుల సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సోమవారం మహిళా ప్రాంగణంలోని శిశు గృహ కేంద్రం, ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సేవలపై ఆరా తీసి, వృద్ధులకు అందుతున్న సదుపాయాలను తెలుసుకున్నారు. శిశుగృహంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న పోషకాహారం(ఫీడింగ్), వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల దత్తత ప్రక్రియపై విచారణ చేయగా, దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు. చిన్నారుల అవసరాలకు సంబంధించిన ఏవైనా అంశాలు ఉంటే వెంటనే తనదృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం అక్కడే నిర్వహిస్తున్న వయోవృద్ధుల డే కేర్(ప్రణామ్)ను సందర్శించారు. వృద్ధులకు అందుతున్న సేవలపై అక్కడున్న వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులు మాట్లాడుతూ, డే కేర్ సెంటర్‌లో క్యారం, చెస్, పత్రికలు, టీవీ వంటి సదుపాయాలు ఉండటంతో సంతోషంగా సమయం గడుపుతున్నామని, భోజనానికి ఇంటికి వెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారు ఆహ్లాదకరంగా సమయం గడపడానికి డే కేర్ ప్రణామ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృద్ధులు ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేర్ సెంటర్‌లోని మెంబర్‌షిప్ రిజిస్టర్, విజిటర్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సెంటర్‌ను సందర్శించే వయోవృద్ధులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, మరింత మెరుగైన సేవలు అందించాలని, ఫిజియోథెరపీ సామగ్రి అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిపి రత్నం, మేనేజర్ మొగులయ్య, సఖి సీఏ కల్పన, డే కేర్ సిబ్బంది దీప, జయశ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సరాఫ్‌పల్లి మంజీర నదిలో జోరుగా ఇసుక దందా

### అడ్డు అదుపు లేకుండా రాత్రింబవళ్లు ఇసుక తరలింపు.. పట్టించుకోని అధికారులు



నది పరివాహన ప్రాంతంలో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లతో నింపుతున్న కూలీలు

**చౌటకూరు, మార్చి 2, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సరాఫ్‌పల్లి గ్రామశివారులో ప్రవహిస్తున్న మంజీర నది నుంచి పలువురు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు ఆనకట్ట మరమ్మతుల దృష్ట్యా ప్రభుత్వం ఇటీవల నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి ఏడుపాయల వనదుర్గా ప్రాజెక్టుకు సింగూరు ప్రాజెక్టుతో పాటు మంజీర జలాశయం నుంచి దిగువకు నీటిని విడుదల చేశారు. వారం రోజుల క్రితం నీటి విడుదల నిలిచిపోవడంతో సహజ సిద్దంగా మంజీర నదిలో ఏర్పడిన ఇసుక మేటలపై అక్రమార్కుల కన్నుపడింది. అప్పటికే కొన్ని రోజులపాటు నదిలో జలాలు దిగువకు వదలడంతో ఇసుక తరలింపునకు బ్రేక్ పడింది. తాజాగా మళ్లీ జలాల సరఫరా నిలిచి పోవడంతో ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నారు. సరాఫ్‌పల్లిలో ఎక్కడ చూసిన ఇళ్ల వద్ద అక్రమంగా తరలించిన ఇసుక నిల్వలే కనిపిస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అని అక్రమార్కులు సమాధానం చెబుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం తక్కువ ధరక ఇసుకను సరఫరా చేస్తున్నప్పటికీ అదేమి పట్టనట్లు సరాఫ్‌పల్లి ట్రాక్టర్ యజమానులు రాత్రింబవళ్లు ఇసుకను తరలిస్తున్నారు. గ్రామంలో 20 నుంచి 30 వరకు ట్రాక్టర్లు ఉన్నాయి. ఒక్కో ట్రాక్టర్ యజమాని రోజుకు 5 నుంచి 10 ట్రిప్పులను ఇసుకను తరలిస్తూ గ్రామంలో నిల్వ చేసుకుని అవసరం ఉన్న పరిసర గ్రామాలకు రూ. 7 నుంచి 10 వేల రూపాయలకు అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు...**

సరాఫ్‌పల్లి మంజీర నదిలో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిలప్‌చెడ్ మండలంలోని పలు గిరిజన తండాల నుంచి కూలీలకు ఆటోల్లో తీసుకొచ్చి ఇసుకను ట్రాక్టర్‌లో నింపినందుకు వేయి నుంచి 15వందల వరకు చెల్లిస్తూ తిరిగి వారిని తండాలకు పంపుతున్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు అధికారులకు ఫోన్‌చేసి సమాచారం ఇస్తే సమాచారం ఇచ్చిన వ్యక్తి పేర్లను గోప్యంగా ఉంచకుండా అక్రమార్కులకు చేరవేయడం గమనార్హం.

**ఇసుకను అక్రమ తరలిస్తే కఠిన చర్యలు తహసీల్దార్**

మంజీర నదిలో నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నామాల కిష్టయ్య హెచ్చరించారు. ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ పట్టుబడితే స్వాధీనం చేసుకుని కోర్టులో డిపాజిట్ చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గ్రామాల్లో అభివృద్ధి పనుల పేరుతో ఇసుక దందా చేస్తే చూస్తూ ఊరుకునేది లేదపి హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం సాండ్ బజార్‌లను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. అభివృద్ధి పనులకు ఇసుకను సాండ్ బజార్ నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. సహజ సిద్దంగా నదిలో ఏర్పడిన ఇసుకు మేటలను తరలిస్తూ పట్టుబడితే కఠినంగా వ్యవహిస్తామని తహసీల్దార్ కిష్టయ్య హెచ్చరించారు.



ప్రతిభా పురస్కారాలకు రూ.2 లక్షల చెక్కును అందజేస్తున్న హరీష్‌రావు

## మంచి కార్యక్రమానికి ఎప్పుడూ సహకరిస్తా

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మార్చి 2,ప్రభాతవార్త :** మంచి కార్యక్రమానికి ఎప్పుడు నా వంతు ప్రోత్సాహం..సహకారం ఉంటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. యాదవ విద్యార్థులకు యాదవ సంఘాల నాయకులు ప్రతి ఏటా ఇచ్చే ప్రతిభా-పురస్కారాలకు తన వంతుగా నెల వేతనం రూ.2 లక్షల చెక్కును జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో యాదవ సంఘం నాయకులకు అందజేసి మాట్లాడారు. విద్యార్థుల్లో మరింత ప్రోత్సాహం కలిగేలా అవార్డులు, పురస్కారాలు ఉపయోగపడుతాయన్నారు. మరిన్ని ఆర్థిక వనరులు సమకూర్చుకొని ఉన్నత విద్యను చదువుకునే విధంగా యాదవ సంఘం చేసే ప్రతి కార్యక్రమానికి అండగా ఉంటానని ఐకమత్యంతో మీ వంతు బాధ్యతగా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ విద్యావంతుల వేదిక, రాష్ట్ర, జిల్లాప్రతినిధులు శ్రీహరియాదవ్, మామిళ్ల ఐలయ్యయాదవ్, గొర్రె మల్లికార్జున్, బైరి అనిల్‌కుమార్, రాజేశం, రాముయాదవ్, బైరి రాములు, రాజు, దాసరి రాజు, తెల్జిరి శ్రీనివాస్, కాలువ ఎల్లయ్య, వేణు,తిరుపతి, యాదగిరి పాల్గొన్నారు.

## మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు..

### గ్రామంలో నిషేధిస్తూ పంచాయతీ తీర్మానం

### ఉల్లంఘిస్తే జరిమానా...

**నార్సింగి, మార్చి 2, ప్రభాతవార్త:** మండలంలోని నర్సంపల్లి గ్రామంలో మద్యం అమ్మకాలు బెల్ట్‌షాపుల నిర్వహణ పూర్తిగా నిషేధించారు. యువత భవిష్యత్తు, సామాజిక ప్రశాంతత, గ్రామ అభివృద్ధి కోసం బెల్టు షాపుల నిర్వహణను పూర్తిగా నిలిపివేయాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ మేరకు సోమవారం గ్రామ పంచాయతీలో సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉపసర్పంచ్ ప్రభాకర్, వార్డుసభ్యులు, పంచాయతీ కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో విస్తృత చర్చ అనంతరం మద్యనిషేధం తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈ నిషేధాన్ని అమలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాల వల్ల యువత మద్యానికి బానిసలుగా మారి కుటుంబాలలో గొడవలు పెరగడం, గ్రామ శాంతి భద్రతలకు విఘాతం కలగడంలాంటి సమస్యలు తరచూ జరుగుతున్నాయని, వాటి నిర్మూలన కోసం తీర్మానం చేశామని అన్నారు. గ్రామంలో మద్యం క్రయ-విక్రయాల పై పూర్తి నిషేధం విధించామని, ఇక మద్యం విక్రయాలను ఉపేక్షించబోమన్నారు. ఎవరైనా తీర్మానానికి వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు చేస్తే లక్ష రూపాయల జరిమానా, మద్యం అమ్మే వారిని పట్టించిన వారికి 25 వేల నజరానా ఇస్తామని కూడా తీర్మానం చేశామని తెలిపారు. గ్రామ సభలో చేసిన తీర్మానాన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా అతిక్రమించకూడదని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సర్పంచ్ భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండాపురం భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ ప్రభాకర్, కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యుడు పామర్తి సందీప్, ఖలీల్, మాజీ సర్పంచ్ కొండాపురం బాలరాజుగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ ఎంఎ రఫీక్, కాంగ్రెస్ నాయకుడు రాజేశ్వర్‌గౌడ్, గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 2, ప్రభాతవార్త :** జిల్లా యువజన క్రీడా కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సిఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబర్చి మొదటి, రెండు మూడవ స్థానాలను సాధించారు. క్రీడాకారుల విజయాలను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ వారిని ఘనంగా సన్మానించారు. క్రీడా రంగంలో జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తూ విశేషంగా రాణించిన మొత్తం 75 మంది క్రీడాకారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. విభిన్న క్రీడా విభాగాల్లో జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విషయం తెలిసిందే. అత్య పత్య గేమ్ విభాగంలో బాలబాలికలు 24 మంది పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. రెజ్లింగ్‌లో 4 మంది, స్విమ్మింగ్‌లో 5 మంది, కిక్‌బాక్సింగ్‌లో 6మంది రాష్ట్రస్థాయిలో విజయాలను సాధించి జిల్లాకు గౌరవాన్ని తీసుకువచ్చారు. జిమ్నాస్టిక్స్‌లో 1, యోగాలో 1, బాక్సింగ్‌లో ఇద్దరు రాష్ట్ర స్థాయి పతకాలను సాధించారు. అలాగే బాల్ బాడ్మింటన్‌లో 3, పవర్ లిఫ్టింగ్‌లో 1, కరాటేలో 5, బాడ్మింటన్‌లో 4, తైక్వాండోలో 6, క్యారమ్‌లో ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... క్రీడా రంగంలో జిల్లాకు ఇది గర్వకారణమని, రాష్ట్ర స్థాయిల్లో మెరిసిన ఈ యువ క్రీడాకారులు భవిష్యత్తులో దేశ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి టి. అఖిలేష్ రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న పంచాయతికార్యదర్శులు

**కొల్చారం, మార్చి 2 ప్రభాతవార్త :** మండలానికి చెందిన కొంతమంది గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ కుమ్మక్కై అక్రమాలకు పాల్పడుతున్నారని సోమవారం ఎంపీడీవో రఫీకు ఉన్నిసాకు వరిగుంతం గ్రామానికి చెందిన యువకులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే వరిగుంతం, సంగాయిపేట కొంగోడు, రంగంపేట, పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల పంచాయతీ నిధులు ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న మహేందర్ అకౌంట్ లో లక్షల రూపాయల నిధులు జమ చేశారని వారు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఈ విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని వరిగుంతం గ్రామ యువకులు కోరారు.

## నాచగిరి బ్రహ్మోత్సవాలకు ఎంపికి ఆహ్వానం

**వర్గల్, మార్చి 2 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో రెండవ యాదగిరిగుట్టగా ప్రసిద్ధిగాంచిన మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్ర వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రంగాచారి సోమవారం మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావులకు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు గోపాలకృష్ణ శర్మ, రిటైర్డ్ ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.



మెదక్ ఎంపి రఘునందన్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

## ఏడుపాయలలో పల్లకీసేవ

**పాపన్నపేట, మార్చి 2, ప్రభాతవార్త:**
పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాభవానీమాత సన్నిధిలో పౌర్ణమిని పురస్కరించుకొని పల్లకీసేవ నిర్వహించారు. సోమవారం సాయంత్రం అమ్మవారిసన్నిధిలో ఉత్సవ విగ్రహాన్ని అత్యంత వైభవంగా అలకరించి పల్లకీలో ఊరేగించారు. ఈ ఊరేగింపు ఆలయం నుండి రాజగోపురము మీదుగా కొనసాగింది. ఈ ఊరేగింపులో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆలయ ఈవో వీరేశం తగిన ఏర్పాట్లుచేశారు.

## వెల్దుర్తిలో ఘనంగా హోలీ సంబరాలు



వెల్దుర్తిలో హోలీ సంబరాలు జరుపుకుంటున్న యువకులు

**వెల్దుర్తి, మార్చి 2, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన వెల్దుర్తి తో పాటు పలు గ్రామాల్లో సోమవారం నాడు హోలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని యువకులు ఘనంగా ఒకరిపై ఒకరు రంగులను చల్లుకున్నారు. ప్రధాన వీధుల గుండా తిరుగుతూ పిల్లలు యువకులు తర్వాత మేము లేకుండా రంగులో మునిగితేలారు. ఆదివారం రాత్రి కామ దహనం కావడంతో సోమవారం రోజు ఘనంగా వలి పండుగను జరుపుకున్నారు. అనంతరం సాయంత్రం వేళ హనుమాన్ గుడి ముందు గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ఇరువైపులా నుండి తాడును లాగుతూ కోలాటాలతో అంగరంగ వైభవంగా హోలీ పండుగ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం తాడును స్థానిక కుడిచెరువు నిమజ్జనం చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడు చంద్రగ్రహణం-ఆలయం మూసివేత

**మనూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
ఈ నెల 3వ తారీఖున చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని బోరంచ గ్రామంలోని శ్రీనల్లపోచమ్మ ఆలయంలో ఉదయం 5గంటలకు అభిషేకం, అలంకరణ, పూజాకార్యక్రమాలు, సేవాకార్యక్రమాలు నిర్వహించి ఉదయం 6గంటలకు ఆలయాన్ని మూసివేస్తామని ఆలయ ఈఓ విభూతి శివరుద్రప్ప ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 4వ తారీఖున ఆలయశుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి అభిషేకం, పూజాకార్యక్రమాలు నిర్వహించి ఉదయం 8గంటల నుంచి భక్తులకు అమ్మవారిని దర్శించుకునే అవకాశం కల్పిస్తామన్నారు.

## అల్లాదుర్గంలో ప్రజావాణికి ఒక్కటే దరఖాస్తు




అల్లాదుర్గంలో ప్రజావాణి నిర్వహిస్తున్న దృశ్యం

**అల్లాదుర్గం, మార్చి 2, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒకే ఒక్క దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ మల్లయ్య తెలిపారు. భూసమస్య పరిష్కారం కోరుతూ అందిన దరఖాస్తును పరిశీలించి త్వరితగతిన సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు. ప్రజలు ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మల్లయ్య మండల ప్రజలకు సూచించారు.

## మహిళాసమాఖ్య భవన నిర్మాణానికి శ్రీకారం



భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న సర్పంచి మద్దూరి సౌమ్యగౌడ్

**అల్లాదుర్గం, మార్చి 2, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి గ్రామ సర్పంచి సౌమ్య సురేష్‌గౌడ్ సోమవారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం 10లక్షల రూపాయలను మంజూరు చేసిందని సర్పంచి పేర్కొన్నారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద శౌచాలయం నిర్మాణానికి సైతం సర్పంచి భూమిపూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వేద ప్రకాష్‌రెడ్డి, పిఆర్ ఏఈ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, గ్రామ కార్యదర్శి ప్రభాకర్, పంచాయితీ వార్డు సభ్యులు బత్తిని రాందాస్, దొంత యాదగిరి, మంగలి పాండు తదితరులు పాల్గొన్నారు.

## నమాజ్‌గడ్డలో మంచినీటి ట్యాంకును నిర్మిస్తాం

**-మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజుయాదవ్**



చెత్తాచెదారాలు తొలిగింపజేసిన మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజుయాదవ్, కౌన్సిలర్‌లు తదితరులు

**నర్సాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని సంగారెడ్డి రోడ్డులోగల నమాజ్‌గడ్డ ఈద్గాలో ప్రజలకు తాగునీటి సౌకర్యంకోసం మంచినీటిట్యాంకును నిర్మిస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజుయాదవ్ హామీ ఇచ్చారు. శనివారం గతంలో కురిసిన భారీవర్షాలతో చెట్లు, పొదలు, ముళ్ళకంపలతో నిండిపోయిన నమాజ్ గడ్డను జెసిబితో శుభ్రపరిచే పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా నర్సాపూర్ పట్టణ ముస్లింల తరపున మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజుయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పురపాలక నూతనచైర్మన్ మాచనూరి లక్ష్మీరాజుయాదవ్‌తోపాటు పట్టణ కౌన్సిలర్లు దావూద్, ఇలియాస్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు ఏవన్ హోండా మహమ్మద్ ఖదీర్, పట్టణ ఏడవవార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ అజ్మత్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ రషీద్, ఖాజీ రియాజుద్దీన్, పట్టణం ముస్లిం మతగురువు ఖాజీ మసియుద్దీన్, మిర్జా జాంగిర్, రియాజ్, మాసోమ్ ఖాన్, హర్షద్ అలీ తదితరులున్నారు.

## లబ్దిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, మార్చి 2, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలపరిధిలోని అనంతసాగర్ గ్రామానికిచెందిన లక్ష్మీబాయి కుమార్తె కళ్యాణలక్ష్మి చెక్కు, అదేగ్రామానికిచెందిన అరె మారుతిరావు సిఎంఆర్‌ఎఫ్ చెక్కు రూ.60000ను లబ్దిదారులకు నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఆయన వెంట శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్‌పాటిల్, నాగిరెడ్డి, శివరెడ్డి, లోకేష్‌రెడ్డి, మస్తాన్, తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

## కుటుంబసభ్యులతో రాహుల్‌ను కలిసిన జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు

**నర్సాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ నిర్వహించారు అయితే సోమవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన కాంగ్రెస్ అధినేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ కుటుంబ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం తోపాటు భవిష్యత్ కార్యక్రమాల గురించి రాహుల్ గాంధీ తనకు సూచించినట్లు తెలిపారు. ఈ సమయంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్య లు ఉన్నారు.




రాహుల్‌గాంధీని కుటుంబసభ్యులతో కలిసిన ఆంజనేయులుగౌడ్

## ఇంటర్ పరీక్షాకేంద్రాలను పరిశీలించిన ఆర్‌డీఓ



పరీక్షాకేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో రామకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్

**నర్సాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షాకేంద్రాలను సోమవారం నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, మండల తహసీల్దార్ శ్రీనివాస్‌తోకలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ టిటివిఆర్ జూనియర్ కళాశాలలో, స్థానిక ఎల్లెంకి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాలను వారు సందర్శించారు. ఈసమయంలో ఆర్డీవో రామకృష్ణతోపాటు తహసీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గంగారం తండాలో తాగునీటి ఎద్దడి



గంగారం తండాలో తాగునీటి సమస్య నెలకొన్న దృశ్యం

**నాగల్‌గిద్ద, మార్చి 2, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గంగారం తండాలో తాగునీటికి తండావాసులు తహతహలాడుతున్నారు. తండాలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో టాంకర్‌ల ద్వారా తండావాసులకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. గ్రామానికి మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో తాగునీటికి అవస్థలు పడుతున్నామని తండా వాసులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా చర్యలుతీసుకోవాలని తండావాసులు కోరుతున్నారు.

## మండల విద్యాధికారి సన్మానం



మండల విద్యాధికారి దీప్లాను సన్మానిస్తున్న ఎస్టీయు శాఖ

**చిన్నశంకరంపేట, మార్చి 2, ప్రభాతవార్త:**
చిన్నశంకరంపేటమండల నూతనమండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దీప్లారాథోడ్‌ను సోమవారం ఎస్టీయు మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని దీప్లారాథోడ్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర, జిల్లా, మండల కార్యదర్శులు పోచయ్య, నరేష్, సతీష్, మండలాధ్యక్షుడు సత్యనారాయణ, శివప్రసాద్, శివకుమార్, నాగరాజు, వేణుమాధవ్, శ్రీకాంత్, సమియద్దీన్, వినయ్, హనుమంతు, సంతోష్, బాలరాజు, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రసాయనశాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పిహెచ్‌డి

**పటాన్‌చెరు, మార్చి 2, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయనశాస్త్రవిభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా డాక్టరేట్‌కు అర్హత సాధించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయనశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ఎస్ సురేంద్రబాబు సోమవారం ఈవిషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం పిహెచ్‌డి పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్‌ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయనశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలువిభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు శ్రీనివాస్ నక్కాను అభినందించినట్టు పేర్కొన్నారు.

## తొలగించిన చెట్లను పరిశీలించిన అటవీ అధికారులు



తొలగించిన చెట్ల కొలతను తీసుకుంటున్న అటవీ అధికారులు

**చిన్నశంకరంపేట, మార్చి 2, ప్రభాతవార్త:**
మండల పరిధి శాలిపేటలో గత రెండు రోజుల క్రితం పంచాయతీ సిబ్బంది గ్రామ వీదుల వెంట ఎన్‌ఆర్‌జీఎస్ పథకం ద్వారా నాటిన చెట్లను నరికేశారు. ఎటువంటి సమాచారం లేకుండా చెట్లను నరికేయడం పట్ల గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ సత్యంగౌడ్ అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా సోమవారం అటవీ శాఖ బీట్ అధికారి ప్రశాంత్ నరికిన చెట్లను పరిశీలించి కొలతలు చేశారు. గ్రామంలో 67 చెట్లను పూర్తిగా నరికేశారని, ఉన్నతాధికారులు నివేదిక పంపిస్తామని తెలిపారు. అధికారుల సూచనల మెరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం లక్షల రుపాయలు ఖర్చు చేసి చెట్లను నాటి, వాటిని సంరక్షిస్తే ఇష్టానుసారంగా పంచాయతీ సిబ్బంది చెట్లను నరకడం పట్ల ఆయన మండిపడ్డారు.

## ఘనంగా హోలీ వేడుకలు



పాఠశాలలో హోలీ సంబరాలను జరుపుకుంటున్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట, మార్చి 2, ప్రభాతవార్త:**
మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో హోలీ వేడుకలు అంబరాన్నంటాయి. యువకులు, పెద్దలు, చిన్నారులు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకున్నారు. వీధివీధిన సంబారాలు ఘనంగా జరిగాయి. మండల పరిధి చందాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు హోలీ పండుగను జరుపుకున్నారు.

## భాజా సే ఇండియాలో పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**-భాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళీకృష్ణ**



బివిఆర్‌ఐటి ప్లేస్‌మెంట్ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

**నర్సాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ సమీపంలోని బివిఆర్‌ఐటి కళాశాలలో గత 5రోజులుగా నిర్వహించిన భాజా సే ఇండియా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూల ద్వారా నియామకాలు జరుగుతాయని భాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. సోమవారం ఎం బాజా సే ఇండియా 2026లో 5వ రోజు దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువ ఇంజనీర్లు హాజరయ్యారు. ఇందులో ప్రముఖ సంస్థలైన జెకె టైర్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, టివిఎస్ మోటార్ కంపెనీ, వర్రాకో ఉద్యోగాల నియామక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ ప్రక్రియలో భాజా సే ఇండియాలో పాల్గొన్న ప్రతివిద్యార్థి బ్యాట్ అనే సమగ్రపరీక్షకు హాజరయ్యారు. పరీక్షలో సాధించిన ప్రతిభ ఆధారంగా సంస్థలు అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి ఆన్లైన్ అంచనాలు, గ్రూప్‌డిస్కషన్స్, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలలో నియామకదశలకు ఆహ్వానిస్తారన్నారు. కార్యక్రమంలో బివిఆర్‌ఐటి ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్‌దుబే, భారతదేశ సలహాదారుగా వ్యవహరించిన డాక్టర్ కె.సివోరా, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, మేనేజర్ బాపిరాజు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ టిఎల్‌ఎన్ సురేష్, లైబ్రేరియన్ ఆఫీసర్ మల్లికార్జున్, కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి 2, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 12వ తేదీన పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా నియోజకవర్గస్థాయి మహిళాదినోత్సవ వేడుకలు నిర్వహించబోతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం సాయంత్రం పటాన్‌చెరు డివిజన్‌పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధశాఖల అధికారులతో మహిళా దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంగా మహిళాదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గపరిధిలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులకు ఈనెల 10,11 తేదీలలో మైత్రి మైదానం వేదికగా వివిధ అంశాల్లో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు 12వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని మహిళలు భారీసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు. మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలషించారు. ఈ సమావేశంలో ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్, సుధాకర్, రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఇందిరా క్రాంతిపథం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో మౌలిక వసతుల అభివృద్ధి

**-జిల్లా కలెక్టర్ సమీక్ష**

**సంగారెడ్డి, మార్చి 2, ప్రభాతవార్త:**
జహీరాబాద్ ప్రాంతంలోని నిమ్స్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నిమ్స్ మొదటిదశలో స్వాధీనం చేసుకున్న భూముల సరిహద్దుల గుర్తింపు, పెంచింగ్ పనులు, సమీప రహదారుల అభివృద్ధి, నిమ్స్‌కు అనుసంధానించే ముఖ్యమార్గాల విస్తరణ వంటి అంశాలపై నిమ్స్, టిజిఐఐసి అధికారులు, సర్వే, రెవిన్యూ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిమ్స్‌లో మౌలిక వసతులు కల్పించే ఎస్‌ఆర్‌ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పదిరోజుల్లో సర్వే పూర్తిచేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతరత్రా మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్ళను ఏర్పాటుచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలోనే భూములుతీసుకుని రైతులకు నష్టపరిహారం చెల్లించామని, కాని మొన్నటి వరకు ఆభూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. సర్వే సందర్భంగా వేసిన హద్దురాళ్ళను రైతులెవరూ తొలగించవద్దని, అలాచేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్‌లు మాధురి, పాండులతోపాటు టిజిఐఐసి జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, తహసీల్దార్‌లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల అధికారులను ఆయా సమస్యలపై సమీక్షించి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. వినతిపత్రాన్ని అందుకున్న కలెక్టర్, అంశాలను పరిశీలించి తగినచర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## పిఎంఎఫ్‌ఎంఈ సీడ్‌ఫండ్‌పై లబ్దిదారులకు అవగాహన

**నర్సాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ మండల సమైక్యలో సోమవారం ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజ్ కిమ్ (పిఎంఎఫ్‌ఎంఈ) సీడ్ ఫండ్ మంజూరైన లబ్దిదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో నర్సాపూర్ కౌడిపల్లి చిలిపిచెడ్ మండలాలకు సంబంధించిన లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి నర్సాపూర్, కౌడిపలి, చిలిపిచెడ్ మండలాల ఎపిఎంలు సంగమేశ్వర్, గౌరీ శంకర్, సంగీత, ఫార్మ్ ఎపిఎం విజయలక్ష్మి, డిస్ట్రిక్ట్ లెవెల్ నోడల్ ఆఫీసర్ ప్రియాంక, మణికంఠ లబ్దిదారులకు అవగాహన కలిగించారు. సమావేశంలో సిసిలు, మండల సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి ఆయిల్‌పామ్ క్షేత్రాన్ని సందర్శించిన రైతులు



రైతు భాగ్యలక్ష్మి ఆయిల్‌పామ్ క్షేత్రాన్ని సందర్శించిన రైతులు

**నర్సాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని నార్మెట్ల గ్రామంలోని రైతు భాగ్యలక్ష్మి ఆయిల్ పామ్ క్షేత్రాన్ని సోమవారం ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలానికిచెందిన రైతులు సందర్శించడం జరిగిందని మండలవ్యవసాయ అధికారి దీపిక తెలిపారు. కార్యక్రమంలో ఉద్యానవనశాఖ అధికారి సంతోష్, వ్యవసాయ విస్తరణాధికారి మోహన్, ఆయిల్ పామ్ టెక్నికల్ పర్సన్ అజయ్, రైతులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కొండాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:**
కొండాపూర్ మాజీ సర్పంచి ఇంద్రారెడ్డి తండ్రి సిరిపురం లక్ష్మారెడ్డి మృతి చెందడం బాధాకరమని స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలపరిధిలోని అనంతసాగర్‌లో సిరిపురం లక్ష్మారెడ్డి మృతి చెందడంతో మాజీసర్పంచి ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వహీద్, సర్పంచి నర్సింలు, ఉపసర్పంచి పాండురంగారెడ్డి, నాయకులు సంతోష్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, రాములు, సంగమేశ్వర్‌గౌడ్, లక్ష్మీకాంత్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## భ్రమరాంబాసమేత మల్లికార్జున కళ్యాణం

**కొల్చారం, మార్చి 2, ప్రభాతవార్త:**
భ్రమరాంబాసమేత మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవ వేడుకలు సోమవారం కమనీయంగా జరిగాయి. మండలంలోని పైతరగ్రామంలో కొలువుదీరిన భ్రమరాంబామల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం మాధవానంద సరస్వతీస్వామి ఆశీస్సులతో గ్రామస్థుల సమక్షంలో కనులపండువగా జరిగింది. ఈ వేడుకల్లో రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి హాజరై లక్షపుష్పార్చన, శివునికి క్షీరాభిషేకం, హోమం తదితర కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తులకు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భానుప్రకాష్‌రెడ్డి, ఎల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కుమ్మరి శివకుమార్, సభ్యులు మాడబోయిన మల్లేశం, కుమ్మరి భూమయ్య, శేఖర్, రాజు, బోయిని నర్సింలు, అంతయ్య, శ్రీకాంత్‌గౌడ్, సంతు, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ దంపతులకు సన్మానం



అత్తెల్లి శ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న నిరంజన్‌శర్మ

**గజ్వేల్ టౌన్, మార్చి 2, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో సోమవారం మున్సిపల్ పరిధిలోని 20వవార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు నిరంజన్‌శర్మ దంపతులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## మహిళాసమైక్య భవనానికి భూమిపూజ

**కొల్చారం, మార్చి 2, ప్రభాతవార్త:**
కొల్చారం మండలంలోని నాయిని జలాల్‌పూర్ గ్రామానికి ఎన్‌ఆర్‌జిఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. సోమవారం నాయిని జలాల్‌పూర్ గ్రామసర్పంచి లంబాడి దేవ్‌సింగ్, ఉపసర్పంచి వెంకట నరసింహులు ఆధ్వర్యంలో మహిళాసమైక్య భవననిర్మాణం కోసం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పిఆర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రాజు, వార్డు సభ్యులు గంగస్వామి, దగ్గు దుర్గయ్య, మధులత, సంతోష, ప్రసాద్, గ్రామపెద్దలు నాయిని చిన్నరాయన్న, నాయిని లక్ష్మయ్య, నాయిని సిద్ధిరాములు, గొల్ల పాండరి, నాయిని నాగభూషణం, తదితరులున్నారు.

## సెయింట్ మేరీస్‌లో హోలీ వేడుకలు

**గజ్వేల్, మార్చి 2, ప్రభాతవార్త:**
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌పరిధి ప్రజ్ఞాపూర్‌లోగల సెయింట్ మేరీస్ విద్యానికేతన్ ఉన్నతపాఠశాలలో ప్రీప్రైమరీ విద్యార్థులు హోలీ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కాట రాయప్ప తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ పండుగను సహజ రంగులతో జరుపుకోవాలని తెలిపారు.

# లిక్కర్ సీసాలపై స్టిక్కర్ల దందా

* బెల్టు షాపులకు అమ్మేందుకు వైన్ షాపుల స్పెషల్ స్టిక్కర్లు
* చేర్యాలలో సిండికేట్ మాయాజాలం * పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

**చేర్యాల, మార్చి 2, ప్రభాతవార్త :** చేర్యాలలోని వైన్‌షాపుల నిర్వాహకులు కొత్త దందాను షురూ చేశారు. మద్యం సీసాలపై స్పెషల్ స్టిక్కర్లు వేసి ఎక్కువ రేట్లకు బెల్టుషాపులకు అమ్ముకోవడం మొదలు పెట్టారు. ఈ స్టిక్కర్లుంటే బెల్టుషాపుల వారు బహిరంగంగా మద్యం అమ్మినా సంబంధిత అధికారులు పట్టించుకోరనిఅర్థం. లేదంటే కేసులు పెట్టి నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేస్తారని ఆరోపణలను న్నాయి. దీంతో ఆ స్టిక్కర్లే బెల్టుషాపులకు మద్యం అమ్మకానికి లైసెన్స్‌గా మారిపోయిందని చెప్పవచ్చు.

**కొత్త దందా తెర ఇలా...**

లిక్కర్ సీసాలపై స్టిక్కర్లు వేస్తూ వైన్స్ షాపుల యజమానులు కొత్త దందాకు తెర తీసారు. బెల్టు షాపులకు మద్యం అమ్మేందుకు స్టిక్కర్లు తయారు చేయించి సీసాలకు అంటిస్తున్నారు. దీంతో వైన్స్ షాపుల్లో ఒక క్వార్టరు బీరుపై ఎమ్మార్పి దానికంటే రూ.15 అమ్మితే బెల్టు దుకాణాల్లో సుమారు రూ. 30 నుండి 50 వరకు అమ్ముకోవాలని ప్రేరిపిస్తున్నారన్నా ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ విషయంపై ఎక్సైజ్ అధికారులను ఫోన్‌లో వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

**గత సీపి విజయ్ కుమార్ సేవలు మరోసారి...**

కొద్ది నెలలుగా సిద్దిపేట పోలీస్ కమిషనర్‌గా పనిచేసి బదిలీ అయిన విజయ్‌కుమార్ సేవలను ప్రజలు మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. తాను వచ్చి బదిలీపై వెళ్లేవరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అవినీతికి చోటు లేకుండా పకడ్బంధీగా చర్యలు చేపట్టారు. దీంతో అధికారులతోపాటు ఎవరూ తప్పుచేయాలన్నా వెన్నులో వణుకు పుట్టేది. జిల్లాలోనూ ప్రశాంత వాతావరణం నెలకొంది. అంతేకాకుండా గ్రామాల్లో ఎక్కడా బెల్టు దుకాణాలు తెరవద్దని ఆదేశాలు జారిచేసి ప్రశాంతతను నెలకొల్పారు. కాని సీపి విజయ్‌కుమార్ బదిలీ కావడంతో యధేచ్చగా మద్యం దుకాణాలు కొనసాగిస్తున్నారు. సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే ఈ తతంగం నడుస్తుందనే ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. ఈ విషయంపై జిల్లా అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.



మద్యం సీసాలకు స్టిక్కర్లు వేసిన దృశ్యం



బంగారు నంది అవార్డు అందుకుంటున్న డాక్టర్ ధర్మనాయక్

## ధర్మనాయక్‌కు వైద్యరత్న అవార్డు

**హుస్నాబాద్ రూరల్, మార్చి 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బల్లునాయక తండాకు చెందిన వైద్యుడు డాక్టర్ లావుడ్య ధర్మనాయక్ అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన మెగా హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనకు వైద్యరత్న బంగారు నంది అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని బిర్లా ఆడిటోరియంలో జరిగిన ఈ వేడుకలో సంస్థ చైర్మన్ శిరీషరెడ్డి సమక్షంలో ప్రముఖ సినీ నిర్మాత, రాజకీయ ప్రముఖుడు అంబికా కృష్ణ ధర్మనాయక్‌కు నంది అవార్డును ప్రదానం చేశారు.

## సిసి రోడ్లు మంజూరు చేయండి



వినతి పత్రం అందిస్తున్న భూక్యా కృష్ణనాయక్, బొడ్డు ఈశ్వర్

**అక్కన్నపేట, మార్చి 2, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామాలకు సీసీ రోడ్లను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా కృష్ణనాయక్, జనగామ సర్పంచ్ బొడ్డు ఈశ్వర్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈజీఎస్ పనులలో భాగంగా సీసీ రోడ్లను మండలంలోని అన్ని గ్రామాలకు వెంటనే మంజూరు చేయాలన్నారు. మండలంలోని కొన్ని గ్రామాలకు మాత్రమే సీసీ రోడ్లు మంజూరుచేసి, మరికొన్ని గ్రామాలను పక్కన పెట్టడం సరైనది కాదని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా గ్రామాల్లో పాలకవర్గం లేకపోవడం వల్ల అనేక సమస్యలు పేరుకు పోయాయని, ముఖ్యంగా రోడ్ల సమస్య తీవ్రంగా ఉందని, సమానంగా నిధులు కేటాయించి అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధి దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

## నిత్యాన్న ప్రసాద వితరణకు రూ.100116 విరాళం




నిత్యాన్న ప్రసాద వితరణకు విరాళం అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, మార్చి 2,ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద వితరణశాలలో రాజపోషకులుగా హైదరాబాద్ రామంతపూర్‌కు చెందిన భక్తుడు వెంకటరామకృష్ణ అనురాధ దంపతులు సోమవారం రూ.100116 విరాళంగా అందజేసి సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వేద ఆశీర్వచనం, స్వామి వారి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఏఈవో బుద్ది శ్రీనివాస్ యాదవ్, రావుల సుదర్శన్‌గౌడ్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు పడిగన్నగారి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన దళిత బిడ్డ శ్రీజకు న్యాయం చేయాలి



జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న శ్రీజ కుటుంబీకులు

**సిద్దిపేట అర్బన్, మార్చి 2, ప్రభాతవార్త :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి శివారులోగల సురభి మెడికల్ కాలేజీలో ఇటీవల అనుమానాస్పదస్థితిలో ఉరేసుకొని మృతి చెందిన శ్రీజ కుటుంబీకులు న్యాయం చేయాలని సోమవారం సిద్దిపేట-హన్నకొండ జాతీయ రహదారిపై బైటాయించి ఆందోళన చేపట్టారు. ఫీజుల వేధింపుల కారణంగానే తమ బిడ్డ బలవన్మరణానికి పాల్పడింది అని ఆరోపించారు. మెడికల్ కాలేజీకి వ్యతిరేకంగా దళిత బిడ్డకు న్యాయం చేయాలంటూ నినాదాలు హోరెత్తించారు. దళిత బిడ్డ శ్రీజకు న్యాయం చేసేవరకు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బాధిత కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమతండాలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ధూళిమిట్ట, మార్చి 2,ప్రభాతవార్త :** మండలంలోని హనుమతండా గ్రామంలో కొనసాగుతున్న విద్యుత్ సమస్యల పరిష్కారించాలని గ్రామ పంచాయతి ప్రజాప్రతినిధులు ఎస్పిడిసిఎల్ జిల్లా ఎస్ఇని కలిసి వినతి పత్రం అందించారు. గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్లు, పాత లైన్లలో వోల్టేజ్ తరచూ కరెంటు అంతరాయం వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. స్పందించిన ఎస్.ఇ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**మర్కుక్, మార్చి 2 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో పోచమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేశారు. గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అర్చకుల వేద మంత్రాలతో నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలో ఐకమత్యం, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడంలో ఆలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. పోచమ్మ ఆలయాన్ని త్వరగా నిర్మించి పెద్దఎత్తున అమ్మవారి పండుగ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిని మహేష్, ప్రశాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వార్డుసభ్యులు గర్జకుంట నాగరాజు, శ్రీనివాస్, ఇసకంటి రాజు, చంద్రయ్య, నర్సింలు, రాములు, యాదగిరి, మల్లేష్, దుర్గయ్య, రమేష్, గణేష్, దేవి తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మతల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన గ్రామస్తులు



బందారంలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించిన దృశ్యం

## బందారంలో స్వయం పరిపాలన దినోత్సవం

**కొండపాక, మార్చి 2, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి స్వయం పరిపాలన ఎంతో ఉపయోగపడుతుందని హెచ్ఎం సిహెచ్. రామచంద్రం అన్నారు. సోమవారం బందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డిఈఒగా శివ, ఎంఈఒగా సిహెచ్ ప్రశాంత్, హెచ్ఎంగా ఎన్. అజయ్‌లు వ్యవహరించగా కార్యక్రమాన్ని హెచ్ఎంతోపాటు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

**గజ్వేల్ టౌన్, మార్చి 2 (ప్రభాతవార్త):** ముక్తమాసాన్‌పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డీఈవోగా నందిని, ఎంఈవోగా వైష్ణవి, హెచ్ఎంగా సఫాన్, ఉపాధ్యాయులుగా రితిక, దివ్యశ్రీ, రిషి, తఖియొద్దీన్, గౌతమ్, హరీష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొడకండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో...**



స్వయం పరిపాలన జరుపుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

**గజ్వేల్ టౌన్, మార్చి 2 (ప్రభాతవార్త):** కొడకండ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మదునాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కళ్యాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను బోధించారని అభినందించారు. నేటి బాలలే రేపటి పౌరులు కావున మంచి విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవోగా అజిత్‌గౌడ్, ఎంఈవోగా ఉత్కర్ష, సిహెచ్ఎంగా తనీష్, ప్రధానోపాధ్యాయులుగా హితేష్, పీఈటిగా భాను తేజస్విని, ఉపాధ్యాయులుగా అక్షయ్, అవినాష్, ప్రవీణ్, అఖిలేష్, నయన్ ప్రవీణ్‌లు వ్యవహరించగా, రహేళ్ల, కల్పన, సాధన, సాయిప్రియలు పర్యవేక్షించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు మదునాల శ్రీనివాస్ బహుమతులను అందజేశారు.

## ఎస్ఆర్‌డిజి స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన

**సిద్దిపేట రూరల్, మార్చి 2,ప్రభాతవార్త :** విద్యార్థులు ఎల్లప్పుడు వైజ్ఞానిక, సాంకేతికత వైపు అడుగులు వేయాలని వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.మల్లయ్య, ప్రిన్సిపల్ పి.సుదర్శన్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ ఎక్స్ రోడ్డులో గల ఎస్ఆర్ డిజి స్కూల్‌లో సోమవారం వైజ్ఞానిక ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన భారత వైజ్ఞానిక పితామహుడు సివి.రామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభా వెలికివస్తుందన్నారు. కార్యక్రమంలో 265 వైజ్ఞానిక నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనను తల్లిదండ్రులు తరలివచ్చి తిలకించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




కెనాల్‌లో పూడికతీత పనులు నిర్వహిస్తున్న దృశ్యం

## కెనాల్‌లో పూడికతీత పనులు ప్రారంభం

**కొండపాక, మార్చి 2, ప్రభాతవార్త :** తపస్‌పల్లి రిజర్వాయర్ నుండి డి4 కెనాల్ ద్వారా కొండపాక మండలానికి సాగు నీరు రావడానికి ఇబ్బందిగా ఉందని రైతుల బిఆర్ఎస్ నాయకుడు అనంతుల ప్రశాంత్‌కు తెలిపారు. దానికి స్పందించిన అయన సోమవారం సొంత ఖర్చులతో తపస్‌పల్లి నుండి కొండపాకకు సాగు నీరు వచ్చే కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలను, కూడిన మట్టిని జెసిబి సహాయంతో తొలగించి కాలువను శుభ్రం చేయించి నీటి ప్రవాహనికి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకున్నారు. అంతే కాకుండా కాలువ శుభ్రం చేయించే కార్యక్రమంలో పాల్గొన రైతులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించడంతో రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, సర్పంచులు బాలస్వామి, బాల్‌రాజు, నాయకులు చిట్టి నర్సింహరెడ్డి, రేపాక స్వామి, సిర్సనగండ్ల ఎల్లం, రాముల యాదగిరి, సోయిల శ్రీనివాస్, సత్యం, యాదయ్య వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠం భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలి



ఎంపిడివోకు వినతిపత్రం అందజేస్తున్న తీగుల్ గ్రామస్తులు

**జగదేవ్‌పూర్, మార్చి 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో సర్వే నెం.768, 769లోగల 4 గుంటల భూమిని గ్రామానికి చెందిన కొంతమంది కబ్జా చేశారని సోమవారం ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డికి తీగుల్ గ్రామస్తులు కొందరు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ కంఠంలోఉన్న 4 గుంటల భూమిని 1985 సంవత్సరంలో దళితులకు ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు కేటాయించారని, ఆ భూమిని గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు కబ్జా చేశారని అన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని, కొందరు నాయకులు వారికి వత్తాసు పలుకుతూ కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి భూమిని కాపాడాలని అన్నారు.

## ఊరూరా కాముని ఆటలు

**జగదేవ్‌పూర్, మార్చి 2 (ప్రభాతవార్త):** హోలీ పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో వారం రోజుల పాటు బాలబాలికలు కాముని ఆటలు ఆడుతున్నారు. హోలీ హోలీల రంగ హోలీ చెమ్మ కేలిల హోలీ అంటూ చిన్నారులు చప్పట్లు కొడుతూ ఇంటింటికి తిరుగుతూ దానం చేయాలని ఆడగగా తమకు కంట్రోల్ బియ్యం వేస్తున్నారని చిన్నారులు వెల్లడించారు. ఈ విషయంపై కొంతమంది పెద్దలు మాట్లాడుతూ గతంలో తాము ఈ విధంగా కాముని ఆటలు ఆడినప్పుడు మొక్కజొన్నలు, పజ్జొన్న, ఉల్వలు, కందులు, పెసర్లు వంటి వివిధ రకాల ధాన్యాలను దానం చేసేవారని, ఇప్పుడు గ్రామాల్లో అలాంటి పంటలు కనుమరుగవుతున్నాయని, ప్రతి ఒక్కరి ఇంట్లో దానం చేసేందుకు కంట్రోల్ బియ్యం మాత్రమే మిగిలాయని అన్నారు. భావితరాలకు ఇలాంటి ధాన్యాలను అందించేందుకు గ్రామాల్లో రైతులు చిరుధాన్యాల సాగుకు మొగ్గుచూపాలన్నారు.



కాముని ఆట ఆడుతున్న చిన్నారులు

## పేద కుటుంబాలకు అండగా ఉంటాం

### ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్‌నాయక్

**హుస్నాబాద్ రూరల్, మార్చి 2, ప్రభాతవార్త :** ఖమ్మం పట్టణ పరిధిలోని వెలుగుమట్ల గ్రామంలో 900కు పైగా పేద కుటుంబాల ఇళ్ల కూల్చివేతను ప్రగతిశీల యువజన సంఘం తీవ్రంగా ఖండించింది. సోమవారం పట్టణంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ సంతోష్‌నాయక్ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తూ చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలను బలవంతంగా ఖాళీ చేయించడం అన్యాయమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి భూ బాధితులకు న్యాయం చేయాలని, లేకపోతే గ్రామ గ్రామాన ఆయనను అడ్డుకుంటామని హెచ్చరించారు. వెలుగుమట్ల భూ బాధితులకు తమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామీణ పేదల సంఘం, ఇతర నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని కోరారు. ప్రభుత్వం పేదల పక్షాన నిర్ణయం తీసుకుని ఇళ్ల కూల్చివేతలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బైరాన్‌పల్లిని వీర బైరాన్‌పల్లిగా మార్చాలి

**ధూళిమిట్ట, మార్చి 2,ప్రభాతవార్త:** మండలంలోని బైరాన్‌పల్లి గ్రామాన్ని వీరబైరాన్‌పల్లిగా అధికారికంగా పేరు మార్చాలని కోరుతూ సర్పంచ్ బర్మ రాజమల్లయ్య సోమవారం పల్లా రాజేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బైరాన్‌పల్లి గ్రామానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని సర్పంచ్ తెలిపారు. రజాకారుల దాడిలో గ్రామానికి చెందిన 119 మందికిపైగా అమరులయ్యారని గుర్తుచేశారు. వారి త్యాగాలకు గౌరవార్థం గ్రామానికి వీరబైరాన్‌పల్లిగా పేరు మారుస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ అంశాన్ని శాసనసభ దృష్టికి తీసుకెళ్లి పేరు మార్పు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. దీనిపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ గ్రామానికి వీర బైరాన్‌పల్లిగా అధికారిక గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని సర్పంచ్ రాజమల్లయ్య తెలిపారు.

## అంగడికిష్టాపూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

**మర్కుక్, మార్చి 3 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్‌పేట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయగా సర్పంచ్ కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాములుగౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలతో పాటు మందులను అందజేశారు. అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహకులను సర్పంచ్ కొండల్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందజేత

**మర్కుక్, మార్చి 2 (ప్రభాతవార్త):** 1995లో 5వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మర్కుక్ గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల దాహం తీర్చేందుకు సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్‌ను అందజేయగా సోమవారం ఎస్ఐ దామోదర్, సర్పంచ్ ర్యాకం యాదగిరిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థుల నీటి కొరతను తెలుసుకొని వారి దాహార్తిని తీర్చడానికి వాటర్ ప్లాంట్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, వెంకట్, రాజయ్య, కృష్ణ, గౌతమి, పూర్వ విద్యార్థులు ఆంజనేయులు, జగన్, బాల్‌నర్సయ్య, వెంకటేష్, లాలయ్య, కృష్ణ, బ్రహ్మాచారి, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, వార్డు సభ్యులు పోయిల లావణ్య ఆంజనేయులు, శ్యామ్‌సుందర్, కనకయ్య, శేఖర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సిసి కెమెరాలు అవసరం : ఎస్ఐ

**మర్కుక్, మార్చి 2 (ప్రభాతవార్త):** గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సిసి కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎస్ఐ దామోదర్ అన్నారు. మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామంలో రామాంజనేయ రైస్ మిల్ యజమాని బుద్ద బాల్‌నారాయణ సహకారంతో ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను సోమవారం ఎస్ఐ దామోదర్ సర్పంచ్ గిలుక బాల్‌నర్సయ్య, మాజీ జెడ్‌పిటిసి యెంబరి రాంచంద్రంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిసి కెమెరాల ఏర్పాటు చేయించిన బాల్‌నారాయణను ఎస్ఐ దామోదర్, గ్రామస్తులు అభినందించారు. అనంతరం దాత బాల్‌నారాయణ తోపాటు గ్రామ నూతన పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మాధవిరాజిరెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, కనకరాజు, పంచాయతికార్యదర్శి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

### -పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్‌శర్మ



మాట్లాడుతున్న శ్రీపాదరామ్ మదునూరి

**మర్కుక్, మార్చి 2 (ప్రభాతవార్త):** విద్యార్థులు ఒక లక్ష్యంతో చదివినప్పుడే జీవితంలో స్థిరపడతారని పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్‌శర్మ అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీపాదరామ్ మదునూరితో అవగాహన కల్పించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎంచుకోవాల్సిన లక్ష్యాల గూర్చి వివరిస్తూ, బాగా చదువుకున్నట్లయితే ఉన్నతంగా రాణిస్తారని తెలిపారు. తల్లిదండ్రుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు మంచిగా చదివి చక్కటి ఫలితాలు పొందాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె.లతిసైదా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలకు బెంచీల అందజేత

**గజ్వేల్ టౌన్, మార్చి 2 (ప్రభాతవార్త):** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు మోడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 120 డెస్క్ బెంచీలను అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్.జ్యోతిర్మయి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది కళాశాలలో అడ్మిషన్ల సంఖ్య పెరగడంతో విద్యార్థినిలు కింద కూర్చోవాల్సివస్తుందని మోడి బిల్డర్స్ జీఎం రజిని దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి 120 డెస్కులను అందజేసినట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలను అందజేసిన మోడి బిల్డర్స్ జీఎం రజినికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఒక సిసి కెమెరా వంద మంది పోలీసులతో సమానం

### తొగుట సిఐ లతిఫ్

**కొండపాక, మార్చి 2, ప్రభాతవార్త :** ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తొగుట సిఐ లతిఫ్ అన్నారు. సోమవారం కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగోల్, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో సిసి కెమెరాలను ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగోల్ గ్రామంలో 4, తిమ్మారెడ్డిపల్లిలో 8 సిసి కెమెరాలను ప్రారంభించినట్లు తెలిపారు. సిసి కెమెరాలు ప్రజలకు ఎంతో భద్రతను కల్పిస్తాయని, సిసి కెమెరాల ద్వారా ఎన్నో ముఖ్యమైన కేసులను చేదించడం జరిగిందని తెలిపారు. సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను అవసరం మేరకే ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు, యువకులు ఏమి చేస్తున్నారో, సెల్ ఫోన్‌లో ఏమి చూస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తుండలని కోరారు. సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరించిన అయా గ్రామాల సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంగోల్ సర్పంచ్ దమ్మక్కపల్లి కర్ణాకర్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కొయ్యాడ వెంకటేష్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన

**సిద్దిపేట అర్బన్, మార్చి 2, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట టాస్క్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జీవన్‌కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో టాస్క్ ట్రైనర్ హేమంత్ కృష్ణ ఇ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అధికృత డీలర్లకు ఇచ్చినట్లయితే బంగారం, వెండి, కాపర్ వంటి విలువైన లోహాలను పొందడమే కాకుండా ప్రమాదకరమైన వ్యర్థాలను శుద్ధిచేయడంతోపాటు పర్యావరణానికి హాని లేకుండా ఉపయోగించుకోవచ్చని సూచించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు చక్కని పరిష్కారం సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్వేత, టాస్క్ కో-ఆర్డినేటర్ హరిప్రసాద్, డాక్టర్ సువర్ణదేవి, కిషోర్, డాక్టర్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# తీగుల్‌లో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు




గెలుపొందిన జట్లకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, మార్చి 2 (ప్రభాతవార్త):** క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని తీగుల్ గ్రామ సర్పంచ్ కుదుదుల రజిత పరశురాం అన్నారు. సోమవారం తీగుల్ గ్రామంలో స్పోర్ట్స్ క్లబ్, గజ్వేల్ న్యూరో సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించగా జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి 46 టీమ్‌లు హాజరుకాగా ఇట్టి క్రీడల్లో ప్రథమ స్థానంలో గజ్వేల్ న్యూరో తీగుల్ జట్టు నిలువగా, ద్వితీయ స్థానంలో అహ్మదీపూర్ జట్టు నిలిచింది. ప్రథమ బహుమతిగా రూ.15వేల నగదు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేల నగదుతో పాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత పరశురాం మాట్లాడుతూ మండలంలో క్రీడలకు తీగుల్ గ్రామం పుట్టినిల్లు అని, ఎంతో మందిని క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత గ్రామానికి ఉందన్నారు. నేటి యువత క్రీడలపై దృష్టి సారించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ న్యూరో డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎండి భానుచందర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, పిఆటి రాజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, ఎల్లయ్య, భానుప్రకాష్ రావు, బిక్షపతి, రామచంద్రారెడ్డి, వివిధ పార్టీల నాయకులు కృష్ణమూర్తి, దయానందరెడ్డి, అశోక్, ఎల్లారెడ్డి, మల్లేశం, మహేష్, కరుణాకర్‌రెడ్డి, ప్రవీణ్, ఐలయ్య, ఉపాధ్యాయులు నేతి శంకర్, జర్నలిస్టు రాంప్రసాద్‌రావు, నరేష్, చిన్నికృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి నరేందర్, కరుణాకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**

**మనూర్, మార్చి 2, ప్రభాతవార్త:** మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని గట్టులింగంపల్లిలో చెరువు మరమ్మతు పనులకు, ఇందిర మహిళాశక్తి భవనం నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమపథకాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. మహిళలకు ఉచితంగా బస్సులో ప్రయాణం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లలాంటి సంక్షేమపథకాలు అమలు చేస్తోందని, ప్రభుత్వ సంక్షేమపథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి చంద్రలీల, ఉపసర్పంచి ప్రతిభ అనిల్ పటేల్, మాజీసర్పంచులు రాజు, బ్రహ్మానంద రెడ్డి, ఇరిగేషన్ అధికారి జలంధర్, పంచాయతీ అధికారి రజనీకాంత్, గ్రామరైతులు పాల్గొన్నారు.



గట్టులింగంపల్లిలో చెరువు మరమ్మతు పనులకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

# సమష్టి సహకారంతో ఆదర్శ మున్సిపాలిటీగా ఇస్నాపూర్

**-మున్సిపాలిటీ తొలి పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్**
**-రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు**

**పటాన్‌చెరు, మార్చి 2, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీని ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులతో కలిసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లక్డారం వార్డు కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత అధ్యక్షతన ఏర్పాటు చేసిన పురపాలిక తొలి పాలకవర్గ సమావేశానికి ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గసభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతనంగా 5 మున్సిపాలిటీలను ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. ప్రతిమున్సిపల్ సమగ్ర అభివృద్ధికోసం ఇప్పటికే 15కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ప్రతి వార్డు పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల కోసం వీటిని కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఐదు సంవత్సరాలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీరు, విద్యుత్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి వార్డుని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పట్లోళ్ల మాధవిరెడ్డి, కమిషనర్ వెంకట కిషన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ఎమ్మెల్సీను సన్మానిస్తున్న దృశ్యం

## హద్నూర్ చేరిన పాదయాత్ర పల్లకీసేవ

**-దత్తగిరి ఆశ్రమంలో భజనలు, పూజలు, కీర్తనలు**



హద్నూర్ చేరుకున్న పాదయాత్ర పల్లకీసేవ

**న్యాల్‌కల్, మార్చి 2, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండలపరిధిలోని బెల్లాపూర్ ఆశ్రమంనుంచి ఝరాసంగం మండలం బర్దీపూర్‌గ్రామంలోని దత్తగిరి ఆశ్రమంలో మార్చి 5వ తారీఖున 47వ వార్షిక అమరతిథిని పురస్కరించుకుని ఈనెల 27న బెల్లాపూర్ ఆశ్రమం నుంచి ఆరంభమైన పాదయాత్ర పల్లకీసేవ సోమవారం మండలపరిధిలోని హద్నూర్‌గ్రామానికి చేరుకుంది. బెల్లాపూర్ ఆశ్రమంనుంచి ప్రారంభమైన పాదయాత్ర పల్లకీసేవ నారాయణఖేడ్, లింగంపల్లి, మహబత్‌పూర్ గ్రామాల్లో రాత్రిళ్లు పాదయాత్రికులు బసచేస్తూ సోమవారం హద్నూర్ గ్రామానికి చేరుకోగా గ్రామస్థులు నిండుకుండలతో పాదయాత్రికులకు స్వాగతంపలికి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజాకార్యక్రమాలు నిర్వహించి భజనలుచేస్తూ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమానికి చేరుకుని పూజలు, కీర్తనలు, ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామస్థుల సహకారంతో పాదయాత్రికులకు, ఆశ్రమానికి చేరుకున్న భక్తులకు గ్రామస్థులు అన్నదాన వితరణచేశారు.

## మహిళాసమాఖ్య భవనాలకు శంకుస్థాపన



మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**కొండాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:** కొండాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచి ప్రియాంక నర్సింలు, వార్డు సభ్యులు బంటు సత్యనారాయణ, గొల్ల శ్రీకాంత్, మన్నె ఎల్లయ్య, వన్నె రామయ్య, కొత్తగడి నవనీతవీరారెడ్డి, కుమ్మెర శ్రీకాంత్‌గౌడ్, అన్వర్ పాషా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ వై.ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ మన్కు అలవేణి, నర్సింహారెడ్డి హాజరైనారు. అలాగే గ్రామపెద్దలు పాతూరు వెంకట్ రెడ్డి, లోకరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామాగౌడ్, వెంకట్‌గౌడ్‌లతో పాటు మహిళాసంఘ సభ్యులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విశేషమద్దతు తెలిపారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం గొల్లపల్లిగ్రామానికి మరింత వెలుగు తీసుకువస్తుందని గ్రామస్థులు ఆశాభావం వ్యక్తంచేశారు.

## సుల్తానాబాద్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయంపాలన



స్వయం పాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**సిర్గాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:** మండలపరిధిలోని సుల్తానాబాద్‌గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా శాయిచరణ్, మండలవిద్యాధికారిగా హర్షవర్ధన్, డిఈఓగా జోయ, ఉపాధ్యాయులుగా రాణి, అమృత, బాగ్య, కృష్ణవేణి, రమాదేవి, విఠల్, లక్ష్మణ్, అనుజ్, కృష్ణపవన్, నరేష్‌లు వ్యవహరించారు. ప్రతిభచాటిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎల్‌బి నాయక్, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, విఠల్, నింగయ్య, అరుంద జ్యోతిలు బహుమతులు అందచేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండలవిద్యాధికారి నాగారం శ్రీనివాస్, విశిష్ట అతిథిగా మధుకర్ రెడ్డిలు హాజరయ్యారు.

## చాకలి రాజును సన్మానించిన ఆలయ అర్చకులు



చాకలి రాజును సన్మానిస్తున్న శ్రీకేతకి ఆలయ అర్చకులు

**ఝరాసంగం, మార్చి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన చాకలి రాజు గత 25 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలంలో భ్రమరాంబాదేవితో కొలువున్న శ్రీమల్లికార్జునస్వామిని పాదయాత్రగా చేరుకుని దర్శించుకుంటూ వస్తుండటంతో శ్రీకేతకి సంగమేశ్వర ఆలయ అర్చకులు సోమవారం పూలమాలలు, శాలువాలతో సన్మానించి ఆశీర్వచనాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు జి.బసయ్య, శేఖర్, శివకుమార్, పాదయాత్రికులు గౌరీ శంకర్, తమ్మలి సిద్దప్ప, శివప్రసాద్‌లు ఉన్నారు.

## చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలి

**-ఎఎస్‌ఐ తులసీరాం**



ఉత్సవాల్లో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎఎస్‌ఐ తులసీరాం

**మనూర్, మార్చి 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో గత వారం రోజులుగా ఉత్సాహభరితంగా కొనసాగుతున్న శ్రీబీరప్ప ఉత్సవాల్లో నారాయణఖేడ్ షీటీం ఇంచార్జి ఎఎస్‌ఐ తులసీరాం హాజరై ప్రజలకు పలుచట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల భద్రతకు ప్రభుత్వం షీటీంలను ఏర్పాటు చేసిందన్నారు. మహిళలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలకు గురికాక తప్పదని హెచ్చరించారు. విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని హితవు పలికారు. ప్రతివ్యక్తి చట్టాలకులోబడి జీవనంసాగించాలని సూచించారు. కార్యక్రమంలో షీటీమ్ అధికారి చాంగుబాయి, ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ నుండి ఎంఐఎంలోకి




పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

**కొండాపూర్, మార్చి 2, ప్రభాతవార్త:** కొండాపూర్ మండలపరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ఏరియా కన్వీనర్ గౌస్‌పాషా ఆధ్వర్యంలో సోమవారం బిఆర్‌ఎస్ పార్టీ నుండి 25మంది ముస్లింమైనార్టీ యువకులు ఎంఐఎం పార్టీలో చేరారు. అనంతరం ఎంఐఎం పార్టీ జెండాను ఏరియా కన్వీనర్ గౌస్ పాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌస్ పాషా మాట్లాడుతూ ముస్లింల ప్రస్తావన వస్తే బిజెపి, కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలు ఒకటేనని ఎంఐఎం పార్టీ ఏరియా కన్వీనర్ గౌస్‌పాషా అన్నారు. ప్రజాసమస్యలపై ఎంఐఎం పార్టీ ఉద్యమిస్తుందన్నారు. మండలంలో ఎంఐఎంపార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోలానా తాబ్రేష్, ప్రధానకార్యదర్శి హర్షద్, అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడు అజీమోద్దీన్, వైస్‌ప్రెసిడెంట్ మహమూద్, గ్రామ నాయకులు అఫ్రోజ్ సిరాజ్, షోయబ్ అక్తర్, మహబూబ్ అలీ, సమీరుద్దీన్, అమీర్, ముజీబ్, మహమ్మద్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిలో ఎమ్మెల్యే



చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే, స్పీకర్ తదిదతరులు

**నారాయణఖేడ్, మార్చి 2, ప్రభాతవార్త:** హైదరాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వారితో పాటు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, సహచర ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, అద్దంకి దయాకర్, బండ్ల ప్రకాష్, ఎమ్మెల్సీలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పండుగల తేదీల ఏర్పాటుపై సమావేశం

**-పురప్రముఖుల సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి 2, ప్రభాతవార్త:** తెలుగు ప్రజల నూతన సంవత్సరానికి మొదటి పండుగ ఉగాది పర్వదినాన్ని మార్చి 19వ తేదీన, మార్చి 4న హోలీ, మార్చి 27న శ్రీరామ నవమి పండుగలు నిర్వహించుకోవాలని పటాన్‌చెరు డివిజన్‌పరిధిలోని పురప్రముఖుల సమావేశంలో నిర్ణయించారు. సోమవారం ఉదయం పట్టణంలోని శ్రీకోదండసీతారామస్వామి దేవాలయంలో పండుగల తేదీలు ఏర్పాట్లపై పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన పురప్రముఖుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ జడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్లు శంకర్‌యాదవ్, సపానదేవ్, మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీఎంపిపి యాదగిరియాదవ్, గూడెం మధుసూదన్‌రెడ్డి, ఆయా కులసంఘాల అధ్యక్షులు, పురప్రముఖులు పాల్గొన్నారు.

## మండల సమైక్య వివోఏలకు రివ్యూ సమావేశం

**కంది, మార్చి 2, ప్రభాతవార్త:** మండల సమైక్య వివోఏలకు సోమవారం రివ్యూ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సెర్ప్ డిఆర్‌డిఎ, ఎకెపి మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శివలక్ష్మి యాక్టివిటీస్‌పై చర్చించారు. 2025-26 ఆర్థికసంవత్సరానికి మహిళా సంఘాలకు 35కోట్ల టార్గెట్ ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు వందశాతం పూర్తిచేశారని శివలక్ష్మి అభినందించారు. ఎన్‌ఆర్‌ఎల్‌ఎం ప్రాజక్టు కింద లోకోస్‌లో డాటా ఎంట్రీ ట్రాన్సాక్షన్, సభ్యులుగా ఆర్థిక స్థితిగతులు ఎంట్రీ చేయడం జరగుతోందని, మార్చి 20వతేదీ వరకు పూర్తిచేయాలని సెర్ప్ సిఈఓ ఆదేశించారని పేర్కొన్నారు. గ్రామ సమైక్య భవనాల నిర్మాణం ప్రగతిపై చర్చించారు. భవనాల నిర్మాణాలు ప్రారంభంకాని గ్రామాల్లో త్వరగా భవన నిర్మాణాలను ప్రారంభించి పూర్తిచేయాలని సూచించారు. వయోజనవిద్య కింద ఎస్‌హెచ్‌జి సంఘం సభ్యులకు అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా చదువు నేర్పడం జరుగుతోందని, సభ్యులందరికి ఈ నెల 29వ తారీఖున అన్ని గ్రామాల్లో పరీక్షలు నిర్వహిస్తారని, సభ్యులు పరీక్షలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. పిఎంఫమ్‌ల ఫుడ్‌ప్రాసెస్ యూనిట్‌లకు మేష్టరీ కోసం సబ్సిడీ రుణాలు ఉన్నాయని, మార్చి లోపల రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో సిసిలు శశికళ, సంతోష, ప్రవీణ, స్వప్న, భారతి, అకౌంటెంట్ పల్లవి, విఓఎలు నగేష్, వీరేశం, ఉర్మిళ, మల్లేశ్వరి, ఆయాగ్రామాల విఓఎలు పాల్గొన్నారు.

## మంజీరా విద్యాలయంలో ఘనంగా హోళీ



మంజీరా విద్యాలయంలో హోళీ ఆడుతున్న చిన్నారులు

**రామాయంపేట, మార్చి 2, ప్రభాతవార్త:** రామాయంపేట పట్టణంలోని మంజీర విద్యాలయంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత ఉత్సాహంగా, రంగులమయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కలిసి వసంతోత్సవం నిర్వహించారు. విద్యార్థులు కేవలం ప్రకృతిసిద్ధమైన రంగులను మాత్రమే ఉపయోగించి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు హోలీ విశిష్టతను చాటిచెప్పే పాటలు, నృత్యరూపకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, ప్రిన్సిపల్ సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు మోనిక, మీనా, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ సంబరాలు..

**-అనంత పద్మనాభస్వామికి బండ్లు**



హోలీ ఆడుతున్న దృశ్యం

**పాపన్నపేట, మార్చి 2, ప్రభాతవార్త:** మండలపరిధిలోని కొత్తపల్లిలో హోళీసంబరాలు అంబరాన్ని అంటాయి. సోమవారం ఉదయంనుండే యువకులు, చిన్నారులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు డిజె సౌండ్లతో నృత్యాలుచేస్తూ ఆనందంగా గడిపారు. సాయంత్రం కొత్తపల్లి అనంతపద్మనాభస్వామికి బండ్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించగా మహిళలు, గ్రామప్రజలతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలప్రజలు తరలివచ్చి అనంతపద్మనాభస్వామిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించి బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించారు. జాతరకు విచ్చేసిన భక్తులకు స్థానికసర్పంచి కుమ్మరి పద్మాజగన్నాథం, మాజీ జడ్పిటిసి మల్లప్ప, మాజీ ఉపసర్పంచి సత్యనారాయణ, కొత్తపల్లి రైతు సహకారసంఘం మాజీచైర్మన్ త్యార్ల రమేష్‌గుప్తా, నాయకులు సందీప్, రాము, శేఖర్, సోమశేఖర్, వెంకటేశంలు సౌకర్యాలు కల్పించారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం



పంటలపై అవగాహన ఇస్తున్న వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రావు

**గుమ్మడిదల, మార్చి 2, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం కానుకుంట రైతువేదికలో యాసంగి పంటల సస్యరక్షణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు వ్యవసాయ డివిజన్ ఆత్మకమిటీ ఆధ్వర్యంలో కానుకుంట రైతువేదికలో ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి పెద్దసంఖ్యలో రైతులుహాజరై నిపుణులసూచనలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో కానుకుంట, రాంరెడ్డిబావి సర్పంచులు పెంటారెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఎఈఓ ఆస్మిత, ఆత్మ సిబ్బంది స్పందన, రోజా, సాయి, ఉపసర్పంచులు, ఆత్మ డైరెక్టర్లు, స్థానికరైతులు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఉమ్మడి పుల్‌కల్ మండలంలో కామదహనం



చౌటకూరులో కామదహనం చేస్తున్న దృశ్యం

**పుల్‌కల్/చౌటకూరు, మార్చి 1, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని చతుర్థివి కామదహనం ఆదివారం రాత్రి 8గంటలకు నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజల నుంచి కట్టెలు, పిడకలు తీసుకుని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఉంచి నవధాన్యాలు చల్ల వేద బ్రహ్మణుల వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి కామదహనం చేశారు. సోమవారం కామదహనం బూడిదను ప్రజలు ఇళ్లకు తీసుకుపోయారు. ప్రజలు అనారోగ్యానికిగురైతే కామదహనం బూడిదను పూసుకుంటే రోగాలు నయమవుతాయని ప్రజల ప్రగాఢ విశ్వాసం. 3వ తారీఖున చంద్రగ్రహణం ఉన్నందున మంగళవారం మధ్యాహ్నం1గంటలోపు హోలీ పండుగ జరుపుకోవాలని చౌటకూరులోని శ్రీఅన్నపూర్ణకాశీవిశ్వేశ్వర ఆలయ అర్చకులు తీర్థాత రామకృష్ణ తెలిపారు. మధ్యాహ్నం లోపు భోజనాలు చేసుకోవాలని, సాయంత్రం 3.20 గంటల నుంచి రాత్రి 6.47గంటల వరకు సంపూర్ణ చంద్రగ్రహణం ఉంటుందన్నారు.

## భూకబ్జాకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**సదాశివపేట, మార్చి 2, ప్రభాతవార్త:** లేని భూమిపై అక్రమంగా పాస్‌బుక్ పొంది, అక్రమరిజిస్ట్రేషన్ చేసుకొని భూకబ్జాకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని అక్రమ రిజిస్ట్రేషన్ రద్దుచేయాలని ప్రజావాణిలో బాధితురాలు ఫిర్యాదు చేశారు. సదాశిపేట మండలం పెద్దాపూర్‌గ్రామానికిచెందిన వడ్ల లక్ష్మి తమభూమి సర్వేనెంబర్ 474/ఈ2లో 4గుంటల భూమిలో అక్రమంగా, లేనిభూమిలో బై నెంబర్‌తో అక్రమంగా పాస్‌బుక్ పొంది అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని దౌర్జన్యంగా భూమి స్థలంలోకి ప్రవేశంచేసి భూకబ్జాకు పాల్పడుతూ సిమెంట్ స్తంభాలు తొలగించి భౌతిక దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకొని అక్రమంగా జారీచేసిన పాస్ బుక్, రిజిస్ట్రేషన్ రద్దుచేసి. భూమికి రక్షణకల్పించాలని అక్రమదారులనుండి ప్రాణరక్షణ కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో, జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఎస్‌పికి వేరువేరుగా వినతిపత్రం ఇచ్చారు పెద్దపూర్ గ్రామానికి చెందిన వడ్ల లక్ష్మి. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, పెద్దపూర్ గ్రామస్థులు వడ్ల లక్ష్మణ్, మన్నె బాబన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి**
**-పటాన్‌చెరులో ఘనంగా ఆర్యవైశ్య మహిళాదినోత్సవ వేడుకలు**



సన్మానం చేస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి 2, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని వాసవి ఫంక్షన్ హాలులో సోమవారం ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దశాబ్దం క్రితం వరకు మహిళలు వంటిల్లుకే పరిమితమయ్యే వారిని, నేడు అన్ని రంగాల్లో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నెలకొల్పారని అన్నారు. అన్ని రంగాల్లో సమాన అవకాశాలు లభిస్తున్నప్పటికిని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదని అన్నారు. సమాజంలో ఆడపిల్లల చదువుకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో మహిళా సంక్షేమం ఆర్థిక అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ హారిక విజయ్ కుమార్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.